## నిజాయితీ చాటిన ఆటో డ్రైవర్‌కు సత్కారం

**శామీర్‌పేట, జూలై 27, ప్రభాతవార్త :** ఆటో డ్రైవర్ నందకిషోర్ మానవత్వంను, నిజాయితీని చాటుకున్నారు. ఓ మహిళ తన హ్యాండ్ బ్యాగును తన ఆటోలో ప్రయాణించి మరిచి పోవటంతో వెంటనే ఆ హ్యాండ్ బ్యాగును ఆ ఆటో డ్రైవర్ నందకిషోర్ శామీర్‌పేట పోలీసులకు అప్పగించి మానవత్వంను చాటుకున్నారు. ఆదివారం శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ ఈ విషయాన్ని తెలియజేశారు. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం 6గంటల సమయంలో ఓ మహిళ ఆటోలో ప్రయాణించినట్లు తెలిపారు. అయితే ఆటోలో హ్యాండ్ బ్యాగును మిగతా 2లో



పోలీస్‌స్టేషన్‌లో బ్యాగు అప్పగించిన ఆటో డ్రైవర్ నందకిషోర్‌ను సన్మానించిన సిఐ



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## పుణ్యక్షేత్రాలకు ఆర్‌టిసి స్పెషల్ బస్సులు

**శామీర్‌పేట, జూలై 27, ప్రభాతవార్త :** శ్రావణమాసంను పురస్కరించుకుని పుణ్యక్షేత్రాల ధర్శనం కోసం ప్రత్యేకంగా ఆర్టీసి బస్సులను హకీంపేట్ ఆర్టీసి డిపో నుంచి నడపటం జరుగుతుందని ఆర్టీసి విలేజ్ బస్సు ఆఫీసర్ గోపు శ్రీనివాస్‌పటేల్ పేర్కొన్నారు. ఆగస్టు 2వ తేదీన శామీర్‌పేట మండలంలోని హకీంపేట్ ఆర్టీసి డిపో నుంచి పుణ్యక్షేత్రాలు అయిన స్వర్ణగిరి, వరంగల్ భద్రకాళి టెంపుల్, వేయి స్థంభాలగుడి, రామప్పగుడి, రామప్ప చెరువు, అక్కడి నుంచి మేడారం సమ్మక్క-సారక్క గద్దెల వరకు ఆర్టీసి బస్సులను నడపటం జరుగుతుందన్నారు. అయితే పెద్దలకు 1,000 (వెయ్యి) రూపాయలు, పిల్లలకు 600 (ఆరువందలు) రూపాయలు అని ఆసక్తి ఉన్న వారు టికెట్లు బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికే ఓ బస్సుకు సంబంధించి 20టికెట్లు బుక్ అయినట్లు, మిగిలిన 20టికెట్లు ఉన్నట్లు ఆసక్తి ఉన్న వారు త్వరగా బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు తూంకుంట మున్సిపాల్టీ విలేజ్ ఆర్‌టిసి బస్సు ఆఫీసర్ గోపు శ్రీనివాస్‌పటేల్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రాజెక్టుల వద్దకు ఎవరూ వెళ్లద్దు

**జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ప్రజలకు హెచ్చరిక**

**లీకేజీలపై దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశం**

**వాటర్ ఫ్లో ఉండేలా చూడాలని సూచన**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 27, ప్రభాతవార్త :** భారీ వర్షాల వలన ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు, చెరువుల దగ్గరకు వెళ్ళరాదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ఆదివారం వికారాబాద్ జిల్లా సర్పన్‌పల్లి ప్రాజెక్టును జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు యొక్క నీటి మట్టం, ఎన్ని ఫీట్ల లోతు ఉందని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు సామర్థ్యం 0.25 టీఎంసీ ఉందని, ప్రస్తుతం 0.18 సామర్థ్యం ఉందని, రెండు ఫీట్ల నీటి మట్టము పెరిగితే ప్రాజెక్టు నిండుతుందని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఎక్కడైనా లీకేజీలు ఉన్నాయా, క్రింది భాగం వాటర్ ఫ్లో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. చుట్టూ పక్క గ్రామాల వారు ప్రాజెక్టు సమీపంలోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్‌తో పాటు ఇరిగేషన్ ఈఈ మధుసుధన్ రెడ్డి ఉన్నారు.

**గ్రామ పాలనాధికారి, సర్వేయర్‌ల పరీక్ష కేంద్రం తనిఖీ**



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

**వికారాబాద్, జులై 27, ప్రభాతవార్త:** గ్రామ పాలన అధికారి, లైసెన్సెడ్ సర్వేయర్ పరీక్షా సెంటర్‌ను ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తనిఖీ చేశారు.

ఆదివారం గ్రామ పాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా సెంటర్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరు ను పరిశీలించారు. అభ్యర్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అ నుగుణంగా, పరీక్షల ు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 83 మంది అభ్యర్థులకు గా ను, 66 మంది హాజరయ్యారని, 17మంది గైర్హాజరు అయినట్లు




సర్పన్‌పల్లి ప్రాజెక్టును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్‌లో 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు జరిగిన పరీక్షకు 139 మంది అభ్యర్థులకు గా ను 121 మంది హాజరయ్యారని, 18 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు . లైసెన్స్‌డ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పరీక్ష కు కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలీసు బందో బస్తుతో పాటు ఎలాంటి కాపీ జరుగ కుండా పరీక్ష ను సజావుగా నిర్వహించాలని అధికా రులకు సూచించారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడీ రాంరెడ్డి, ఆర్‌డిఓ వాసుచంద్ర, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి రాజేశ్వరి, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ నెమత్ హాలీ తదితరులు

# మొక్కు'బడ్డే' నా?




పాలకులు విద్యా రంగానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామంటూ చెబుతున్నా ఆచరణలో అది అమలుకు నోచుకోవడం లేదు. చాలా చోట్ల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యయులు లేక పోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. విద్యాశాఖలో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు పర్యవేక్షణాధికారుల కొరతతో పాటు పాఠశాలల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఉపాధ్యాయ సంఘాల నాయకులు చెబుతున్నారు. నందిగామ, పెద్దేముల్ ప్రాంతంలో చిన్నారులు పడుతున్న సమస్యలపై వార్త ప్రత్యేక కథనం. 4



# ఈసారి రసవత్తరం

**స్థానిక ఎన్నికలపైనే అందరి దృష్టి**

**పట్టు కోసం కమలం, ప్రతిష్ట కోసం హస్తం**

**మేము సైతం అంటున్న వామపక్షాలు**

**తగ్గేదెలే అంటున్న క్యాడర్**

**అన్ని పార్టీల్లోనూ అంతర్గత కసరత్తు**

**కోట్‌పల్లి, జూలై 27, ప్రభాతవార్త ;** స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు రాజకీయ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. జట్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. స్థానిక ఎన్నికల నిర్వహణ ఖాయంగా ఉంటుందనే సంకేతాలతో పార్టీల కేడర్‌ను సమాయత్తం చేస్తున్నాయి. కాంగ్రెస్, బీజెపి ఈ దిశగా కార్యచరణ మొదలు పెట్టాయి. వామపక్ష పార్టీల నాయకులు సైతం అవకాశమున్నచోట బరిలో దిగేందుకు ప్రయత్నిస్తుండగా బీఆర్ ఎస్ పార్టీ నాయకులు సైతం రిజర్వేషన్లు ఖరారయితే పోటీ పడేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు. కోట్‌పల్లి మండలంలో స్థానిక ఎన్నికల పోరుకు రాజకీయ పార్టీలు, నాయకులు రంగం సిద్ధం చేసుకుం టుండడంతో క్షేత్రస్థాయిలో సందడి మొద లైంది. పదేళ్ల తరువాత తెలంగాణ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలోనూ విజయబావుటా ఎగుర వేయడమే ఏకైక లక్ష్యంగా కార్యాచరణ చేపట్టింది. వికారాబాద్ నియోజక వర్గంలోని కోట్‌పల్లి, బంట్వారం మండలాల్లో స్థానిక ఎన్నికల్లో పోటీచేసి సత్తా చాటేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ, బీజెపి, పార్టీ నాయకులు మిగతా 2లో

# పేరుకే ఉచితం

## తీరు చూస్తే పెను భారం

**సొంతింటి కోసం ఇందిరమ్మ లబ్దిదారుల ఆపసోపాలు**

**క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోని సర్కారు ఉచిత హామీలు**

**రూ.ఐదు వేలకు పెరిగిన ట్రాక్టర్ ఇసుక ధర**

**రూ.45 వేల వరకు అవుతున్న ఇసుక ఖర్చు**

**మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు 517**

**14 ఇళ్లు మాత్రమే బెస్‌మెంట్ పూర్తి**

**పేదోడికి అందుబాటులో లేని నిర్మాణ సామగ్రి, మేస్త్రీల ఛార్జీలు, కూలీ ధరలు**



ధారూరు అవుసుపల్లిలో పనులు పరిశీలించిన కలెక్టర్ (ఫైల్‌ఫోటో)

**కోట్‌పల్లి/ధారూర్, జూలై 27, ప్రభాతవార్త :** దేవుడు కరుణించినా పూజారి కరుణించడం లేదన్నటుగా ఇందిరమ్మ ఇళ్ల పరిస్థితి తయారైంది. సొంతింటి కల సాకారం కష్టసాధ్యమంటున్నారు. పెరిగిన నిర్మాణ సామగ్రి ధరల వల్ల రూ.5 లక్షలు సరిపోవని లబ్ధిదారులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని ప్రారంభించింది. గ్రామాల్లో లబ్దిదారులను ఎంపిక ప్రక్రియ అత్యంత పగడ్బందీగా చేపట్టారు. దాంతో ఎంపికైన లబ్ధిదారులు కఠినమైన నిబంధనల మధ్య ఇండ్ల పనులను ప్రారంభించారు. అయితే, ఇదే అదునుగా భావించిన వ్యాపారులు భవన నిర్మాణ సామగ్రి ధరలు పెంచుతున్నారు. సిమెంట్, స్టీలు ధరలే కాకుండా ఇసుక లభ్యత లేక ఇండ్ల పురోగతి కష్టమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా సరఫరా చేస్తామని, రవాణా ఖర్చులను మాత్రమే లబ్ధిదారుడు భరించాలని ప్రభుత్వం ప్రకటించినా ఎక్కడా ఆచరణ సాధ్యం కావడం లేదు. బహిరంగ మార్కెట్లో ఒక్కో ట్రాక్టర్ ఇసుక ధర ఐదు వేల రూపాయలకు పెంచారు. కేవలం ఇసుకకే రూ.35 వేల నుంచి 45 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షల కంటే అదనంగా మరో లక్ష రూపాయల మేరకు భారం పడుతుందని అంటున్నారు.

ధారూర్, మండలంలో అవుసుపల్లి, కోట్‌పల్లి మండలం కంకణాలపల్లి గ్రామాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. ధారూర్ మండల వ్యాప్తంగా 34గ్రామ పంచాయతీలలో 517 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు. ఇందులో 14 మంది రైతులు మాత్రమే బెస్‌మెంట్ పూర్తి చేశారు. ఇందులో 290 ఇండ్లకు ముగ్గు వేశారు. కోట్‌పల్లి మండల వ్యాప్తంగా 264 ఇండ్లు మంజూరు కాగా 14 ఇండ్లుకు బెస్‌మెంట్ పూర్తి చేశారు. మిగతా ఇండ్లు ఇంకా పూర్తి ప్రారంభించలేదు. ధారూర్, కోట్‌పల్లి మండలాల్లో కలిపి మొత్తం 781 ఇందిరమ్మ ఇండ్లు మిగతా 2లో

# కవుల కలాల్లో సమాజాన్ని కదిలించే శక్తి

**-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**

**వికారాబాద్, జులై 27, ప్రభాతవార్త :** కవులు, రచయితలు, కళాకారులకు పుట్టిల్లు తెలంగాణ రాష్ట్రమని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక ఆద్వర్యంలో దాశరధి, సినారె జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యతిధిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రాంతం కవులు, కళాకారులకు, రచయితలకు పుట్టినిల్లు. సామాజిక అంశాలైన, జీవన చిత్రాలైన, విప్లవ గీతాలైన స్పందించే సృజానాత్మకమైన మనసు మన తెలంగాణ ప్రజలదని తెలిపారు. ఆ కోవలోనే సాహితి రంగంలో తెలంగాణకు రెండు కళ్ళ లాంటి వారైన దాశరధి క్రష్ణమాచార్యులు, సింగిరెడ్డి నారాయణ రెడ్డి అని అన్నారు. కవి, రచయిత అయిన దాశరధి ప్రజా సమస్యలపై, నిరంకుశంపై తిరుగుబాటు దోరణి, ప్రజల ను చైతన్యవంతం చేసే పద బాణాలతో రచనలు చేశారని గుర్తు చేశారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ.. అంటూ ప్రపంచానికి తెలంగాణ గొప్పతనాన్ని ఎలుగెత్తి చాటి, తెలంగాణ ఉద్యమానికి ప్రేరణగా నిలిచారని అన్నారు. సినీ గేయ రచయితగా ఎన్నో ఆణిముత్యాల ు రచించి ప్రసిద్ధి చెందారని తెలిపారు. దాశరధి 1974 లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించడం, వారి కవితా ప్రతిభకు ఒక మచ్చు తునక అని కొనియాడారు. దాశరధిని గౌరవిస్తూ సాహిత్య రంగంలో కృషి చేసిన వారిని గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాశరధి సాహితీ పురస్కారాల ు అందిస్తుందని తెలిపారు. ఆధునిక తెలుగు సాహితీ రంగంలో సినారే అంతటి గొప్ప వ్యక్తి మరొకరు లేరని. కవిగా, సాహితీ వేత్తగా, రచయితగా వారు బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. వారి ప్రతిభ ను గుర్తించి జ్ఞానపీఠ్ పురస్కారం, పద్మశ్రీ, పద్మభూషణ్, నంది పురస్కారంతో పాటుగా ఇంకా ఎన్నో అవార్డులు, రివార్డులు, గౌరవ డాక్టరేట్లు వరించాయని గుర్తు చేశారు. అద్భుతమైన సినీ గీతాల ు రచించి సంగీత అభిమా నుల ను అలరింపచేశారని అన్నారు. తెలుగు సినిమా రంగంలో ఎన్నో ఆల్ టైమ్ హిట్ సాంగ్స్ రచన చేసింది మన సి.నారాయణ రెడ్డి అని అన్నారు. కవులు, కళాకారులు, రచయితలు వారి రచనలతో సమాజాన్ని కదిలించే శక్తి కలిగిన వారు కవులు, కళాకారులని తెలిపారు. అందుకే కవులకు, కళాకారులకు సమాజంలో ఎల్లప్పుడూ ఆదరణ ఉంటుందని, కవులకు, కళాకారులకు మరణం ఉండదని, భౌతికంగా వారు దూరమైనా వారి చేతి నుండి జాలువారిన అక్షర సుమాలు మన మదిలో ఎల్లప్పుడు కొలువుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కిషన్‌నాయక్, ఆర్టీఏ మెంబర్ జాఫర్, నాయకులు సుధాకర్‌రెడ్డి, రమేశ్‌కుమార్, నర్సిములు గుప్త, నరోత్తంరెడ్డి తదితరులు ఉన్నారు.



స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు రచన పుస్తకాలు అందజేసి సత్కరిస్తున్న సాహితీ సంస్కృతిక వేదిక సభ్యులు






పెచ్చులు ఊడిన బ్రిడ్జిని పరిశీలిస్తున్న బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి తదితరులు, బ్రిడ్జి ప్రారంభోత్సవ శిలాఫలకం

# ఏడాదిన్నరలోపే కడ'గండ్లు'

**ప్రమాద స్థితిలో కాగ్నా నది వంతెన**

**పెచ్చులూడిన బ్రిడ్జి పైభాగం**

**వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం**

**నాణ్యతాలోపమే కారణమని స్థానికులు ఆగ్రహం**

**యాలాల, జూలై 27 (ప్రభాతవార్త) :** బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కమీషన్ల కక్కుర్తి పరాకాష్టకు చేరుకుందనడానినకి కాగ్నా నదిపై నిర్మించిన బ్రిడ్జి ప్రత్యేక సాక్ష్యంగా నిలోస్తోంది, అప్పటి పాలకులు కాంట్రా క్టర్లు కుమ్మక్కై అభివృద్ధి పనులు నాసిరకంగా పూర్తిచేసి ప్రజాధనాన్ని దోచుకున్నారనడానికి ఇది నిలువెత్తు నిదర్శనం. చిన్న పాటి వర్షానికే వంతెన పైభాగం పెచ్చులు ఊడి ప్రమాదకరంగా మారింది. భారీ వర్షాలు, వరదలు వస్తే పిల్లర్లు వుంటా యో పోతాయోనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రూ.16కోట్ల 80 లక్షల అంచనా వ్యయంతో తాండూరు-మహబూబ్‌నగర్ జాతీయ రహదారి లక్ష్మీనారాయణపూర్ శివారు కాగ్నా నదిపై వంతెన నిర్మాణం చేపట్టారు. సరిగ్గా ఏడాదిన్నర క్రితం అప్పట్లో ఉన్న మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి అట్టహాసంగా బ్రిడ్జిని ప్రారంభించారు. ఇటీవల కురిసిన వర్షాలకు బ్రిడ్జి పైభాగం కాంక్రేటు కొట్టుకుపోయి స్టీలు దర్శనమిస్తున్నాయి. కాంక్రీటు మిగతా 2లో

## మోక్షధృతికి నాట్యప్రపూర్ణ అవార్డు ప్రదానం

**ఘట్‌కేసర్, జూలై 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌కు చెందిన మోక్షధృతికి నాట్యప్రపూర్ణ అవార్డు లభించింది. కూచిపూడి నాట్యంలో అత్యంత ప్రతిభా ప్రాటవాలు ప్రదర్శించిన కూచిపూడి నాట్య కళాకారిణి మోక్షధృతి పలు అవార్డులను సొం తం చేసుకుంటున్నది.

హైదరాబాద్ నగరంలోని భారత్ వికాష్ పరిషత్ హాలులో ఆదివారం సూర్యచంద్ర కల్చరల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వ ర్యంలో నాట్యరవళి అవార్డుల ప్రధాన కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మోక్ష ధృతి తన నాట్యంతో చూపరులను ఆకట్టుకొని అందరి ప్రశంసలు అందుకుంది. ఆమె ప్రదర్శనకు ముగ్దులైన నిర్వహకులు మోక్షధృతికి నాట్యప్రపూర్ణ ఆవార్డును ప్రదానం చేశారు. ఆర్గనైజేషన్ అధ్యక్షులు మోహన్‌చంద్ర, డాక్టర్ రేణుకల చేతుల మీదుగా మోక్షధృతి అవార్డులు అందుకుంది.

## గోరక్షకులపై దాడికి యత్నం

**-భజరంగదళ్, గోరక్షక్‌దళ్ ఆందోళన**

**ఘట్‌కేసర్, జూలై 27, ప్రభాతవార్త:** గోరక్షనాయకుడు, జిల్లా బిజెవైఎం అధ్యక్షులు పవన్‌రెడ్డిపై ఎంఐఎం గుండాలు దాడికి యత్నించడాన్ని నిరసిస్తూ ఘట్‌కేసర్‌లలో ఆందోళన నిర్వహించారు. స్వామిజీలు శ్రీదుర్గానందపూరి, శ్రీవీర ధర్మజాస్వామిలతో పాటు బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పవన్‌రెడ్డి, పలువురు బిజెపి, బిజెవైఎం, గోరక్షక్‌ధళ్, భజరంగదళ్ నాయకులు ఎదులాబాద్ రోడ్డుపై ఎంఐఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఒడిషా రాష్ట్రం నుంచి భారీ కంటైనర్‌లో హైదరాబాద్‌లోని బహుదూర్‌పుర జంతువధశాలకు ఆవులను తరలిస్తుండగా పోలీసులకు సమాచారం ఇస్తే ఏలాంటి చర్యలు తీసుకోలేదని స్వామిజీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గోవులను తరలిస్తున్న లారీని ఆపేందుకు ప్రయత్నించిన గోరక్షాదళ్, భజరంగ్‌దళ్, బిజెవైఎం కార్యకర్తల వాహనాలను,

## వేడుకగా రేణుకఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

**ఘట్‌కేసర్, జూలై 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లో ఆదివారం శ్రీరేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. అర్చకుల మంత్రోచ్చారణాలు, డప్పుశబ్దాల మధ్య ఆలయంలో రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. సీఎంఆర్ హెల్త్‌సిటి సిటి చైర్మన్ డాక్టర్ చామకూర భద్రారెడ్డితో పాటు బిజెపి నాయకులు విచ్చేసి పూజలో పాల్గొనగా ఆలయ కమిటీ చైర్మన్ బలరాం, సభ్యులు శాలువాతో సన్మానించారు. మాజీ ఎంపిపి-బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, జిల్లా బిజెవైఎం అధ్యక్షులు పవన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండారి అంజనేయులు, మున్సిపల్ ప్రధానకార్యదర్శి చెల్లక శ్రీధర్, నాయకులు బచ్చు నాగేశ్‌గుప్తా, పోచయ్య, బాబుచారీ, లక్ష్మయ్య, రవి, అనిల్‌గౌడ్, రాముయాదవ్, పవన్‌సింగ్, ఉదయ్ పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 27, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం తెలంగాణ సంస్కతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలు ఘనంగా కన్నుల పండుగగా జరిగాయి. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ, రాజీవ్ గృహకల్ప కాలనీ, ఎల్‌ఐజీ కాలనీ, పోచారం తదితర గ్రామాల్లో గ్రామస్తులకు ఏర్ర పోచమ్మ, నల్ల పోచమ్మ, మహంకాళమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మ అమ్మ వార్లకు భక్తులు నైవేద్యం వండి బోనంతో ఉరేగింపు వెళ్లి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు.



మహిళలు బోనాల ఉరేగింపుతో ఆలయాలకు వెళ్తున్న దృశ్యం

**లాల్‌గడిమలక్‌పేట్‌లో**

**శామీర్‌పేట, జూలై 27, ప్రభాతవార్త :** లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో మాలవాడలో గల నల్లపోచమ్మ అమ్మవారికి ఆలయానికి వెళ్లి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నామైన బోనాల పండుగ ఉత్సవాలను మిగతా 2లో

## పోచమ్మకు బంగారు ముక్కుపుడకల విరాళం

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 27, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ నల్ల పోచమ్మ, ఏర్ర పోచమ్మ అమ్మవార్లకు బోనాల వేడుకల సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు బోయపల్లి సత్తిరెడ్డి తిరుమలత దంపతులు బంగారు ముక్కుపుడకలు సమర్పించారు. ముగ్గురు అమ్మవార్లకు మూడు బంగారు ముక్కు పుడకలు ఆదివారం రోజున సమర్పించినట్లు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ కేఎం. రెడ్డికి బి. సత్తిరెడ్డి బంగారు ముక్కు పుడకలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, ఆలయ కమిటీ డైరక్టర్ జితేందర్ నాయక్, నాయకులు రాధారపు శ్రీశైలం, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, మాన్విక్, బోయపల్లి మల్లారెడ్డి, కుషాల్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బంగారు ముక్కు పుడకలు విరాళంగా అందజేసిన సొసైటీ మాజీ డైరక్టర్ సత్తిరెడ్డి దంపతులు

# కలిసి కదులుదాం.. బలంగా పోరాడదాం..

### -టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య

**షాద్‌నగర్, జూలై27, ప్రభాతవార్త:** టిడబ్ల్యుఎఫ్ సభ్యత్వం తీసుకున్న షాద్ నగర్ మెజార్టీ సీనియర్ జర్నలిస్టులు కనివిని ఎరుగనీ రీతిలో టిడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ డివిజన్ సమావేశం జర్నలిస్టులమంతా కలిసి కదులుదాం.. సమస్యలపై బలమైన పోరాటాలు చేద్దాం.. జర్నలిస్టుల సమస్యలు తీర్చేందుకు కృషి చేద్దాం.. దీనికోసం ఎవరినైనా ఎదిరిద్దాం.. అని టిడబ్ల్యూజెఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని నాగులపల్లి గ్రామ శివారులో గల స్వదేశీ కంట్రీ సైడ్ రిసార్ట్స్ లో సంఘం సమావేశం ఆదివారం పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమంలో 77 మంది నియోజకవర్గానికి చెందిన వివిధ మీడియాలకు సంబంధించిన జర్నలిస్టులు ఆయన సమక్షంలో టిడబ్ల్యూజేఎఫ్ సంఘంలో చేరారు. సీనియర్ జర్నలిస్ట్ లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఆంధ్రజ్యోతి పిసి ఇంచార్జ్ టంగుటూరి సంజయ్ కుమార్, ఈనాడు ప్రతినిధి రంగనాథ్, వార్త ప్రతినిధి జర్నలిస్ట్ కేపి, సీయాసత్ ఉర్దూ ప్రతినిధి మన్సూర్, ఆంధ్రప్రభ ప్రతినిధి సారాపు రమేష్, టీ న్యూస్ చంద్రశేఖర్, రాజ్ న్యూస్ రాకేష్, జీ తెలుగు ఖాజాపాషా, ఆర్ టివి సాయినాథ్ రెడ్డి, బిఆర్కె న్యూస్ ప్రతినిధి మచ్చేందర్, ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్టులు రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్యతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, జగన్, జిల్లా కార్యదర్శి సైదులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, దేవేందర్, రఘుపతి రెడ్డి తదితరులకు బొకేలతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులను రాష్ట్ర నాయకులు సత్కరించారు. పలువురు జర్నలిస్టులకు సభ్యత్వ పత్రాలు ఇచ్చి సంఘంలో చేర్చుకున్నారు. పోరాటం మొదలైంది.. రాష్ట్ర అధ్యక్షుడు సోమన్న గత ప్రభుత్వం పదేళ్లపాటు ఎన్నో ఆశలు చూపి జర్నలిస్టులను మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో పయనిస్తుందని అన్నారు. ఈ క్రమంలో జర్నలిస్టుల పోరాటం మళ్ళీ మొదలు పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టు కేపీతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. గతంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా సంఘాన్ని కేపీ విస్తృతం చేసేందుకు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన వెళ్లిన తరువాత సంఘం కొంత బలహీన పడిందని, ఇప్పుడు మళ్లీ పుంజుకుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ఇతర జర్నలిస్టు సంఘాలు ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వానికి అంటగాగుతూ జర్నలిస్టుల సమస్యలను పక్కకు తోస్తున్నాయని మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యలు చాలా ఉన్నాయని జర్నలిస్టులు పెరుగుతున్నట్లే వారి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ ఫెడరేషన్ సంఘంలో ఉమ్మడి జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా ఆ తర్వాత రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉందని తిరిగి సొంత యూనియన్ కు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో.. జాతీయ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, వార్త బ్యూరో రఘుపతి, గణేష్, శ్రీనివాస్ చారి, చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, భవాని వేణు గోపాల్, టంగుటూరి సంజయ్ కుమార్, సరపు రమేష్ కుమార్, స్థానిక అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరసింహారెడ్డి, నరేష్, మన్సూర్ అలీ ఖాన్, లక్కాకుల రమేష్, రాజేష్, బొబ్బిలి ప్రవీణ్, సురేష్, బాలు, రుక్కయ్య, యాదయ్య, మధు, రవి, మసలీయుద్దీన్, ప్రభాకర్, ఆనంద్, వహీద్, మల్లేష్, దిశ ఆర్కే, విష్ణు, అశోక్, చక్రవర్తి, రమణ గౌడ్, లక్ష్మణ్, ఆంజనేయులు, రాజశేఖర్, నరేందర్, వెంకటేష్, లక్ష్మణ్, బండి గోపాల్, రవి కుమార్, వెంకటయ్య, హర్షద్, మూయిస్ తదితరులు పాల్గొన్నారు.


అనసూయ మృత దేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

## చైతన్య కళాశాల డైరెక్టర్‌కు ఎమ్మెల్యే పరామర్శ

**చేవెళ్ల, జూలై 27, ప్రభాతవార్త :** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన సునుగంటి అనుసూయ మృత దేహంను ఆదివారం చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య సందర్శించారు. శ్రీ చైతన్య కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ తల్లి అనసూయ ఆనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మద్నాహ్నం మరణించిన విషయం తెలుసుకుని హుటాహుటిన మల్కాపూర్ గ్రామానికి చేరుకుని శ్రీకాంత్ కుటుంబానికి సానుభూతిని తెలిపారు. అనసూత మృత తీరని లోటని కుటుంబానికి ధైర్యం చేప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్టారెడ్డి, మాజీ ఎంపిసిటి బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, రవీందర్, యాదిరెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వజనిక కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ధారూరు, జూలై 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కెరెల్లి శ్రీ సత్య సాయి గ్రామీణ సార్వజనిక కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా సావిత్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సాదూరం కంటి వైద్యశాల వారు నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా 195 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 120 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. 40 మందికి కాంటాక్ట్ ఆపరేషన్ చేయాలని నిర్ణయించగా త్వరలో వారికి సాదూరం కంటి ఆసుపత్రి లో ఆపరేషన్ చేయించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో సావిత్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ సమన్వయకర్త చిరంజీవి రెడ్డి, మహమ్మద్ బషీర్, శ్రీ సత్య సాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం సలహాదారుడు అనంతరెడ్డి, ప్రేమ్ కుమార్, వెంకట్ రెడ్డి, రామకృష్ణారెడ్డి ,డాక్టర్ భగవాన్ ,డాక్టర్ రంజిత్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

## స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలి

### -బిజెపి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి

**ధారూరు, జులై 27, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో మండల బిజెపి అధ్యక్షులు రాజు నాయక్ అధ్యక్షతన స్థానిక సంస్థ ఎన్నికలపై స్థానిక కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిథిగా జిల్లా అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటిగారి శివరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలు, ఒకటి జడ్పిటిసి స్థానం గెలిపించుకునేందుకు కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ఎ నెరవేర్చడంలో ప్రజలకు మోసం చేస్తుందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి తెలంగాణ ఆస్తిత్వాన్ని దోచుకుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వివేకానందరెడ్డి, దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు, నరేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, రవీందర్, కృష్ణ, కావలి అంజయ్య, వెంకటయ్య, పరమేష్, రాఘవేందర్ గౌడ్, గోపాల్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నేతల చేరిక

**కొడంగల్, జూలై 27భాతవార్త :** మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అప్పాయిపల్లికి చెందిన బాల్‌రాజ్, పాండునాయక్, రాంజీనాయక్, కాష్యానాయక్‌ల అద్వర్యంలో టీపీసీసీ ప్రతినిధి ఎండీ. యూసుఫ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలతో పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ వార్డు సభ్యులు కిషన్‌నాయక్, బాబునాయక్, బాబ్యానాయక్ తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఆ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.




వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

## దేవరయాంజాల్‌లో ఉచిత వైద్య శిబిరం

శామీర్‌పేట, జూలై 27, ప్రభాతవార్త : దేవరయాంజాల్‌లోని న్యూకాలనీ యూత్ వారి ఆధ్వర్యంలో జివికె గ్రీన్ హెల్త్ హాస్పిటల్ వారు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి సుమారు 72మందికి పరీక్షలు బిపి, షుగర్, థైరాయిడ్, పలు వాటికి సంబంధించి ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. రోగులకు ఉచితంగా వారు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ పేదల కోసం ఉచితంగా ఆరోగ్య శిబిరం నిర్వహించటం పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. పేద ప్రజలు ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేవరయాంజాల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు ఆ హాస్పిటల్ వారికి ఆ యూత్ వారికి జైపాల్‌రెడ్డి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూకాలనీ యూత్ సభ్యులు, హాస్పిటల్ ప్రతినిధులు, గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

## అబ్దుల్‌కలాం సేవలు చిరస్మరణీయం

**ఘట్‌కేసర్, జూలై 27, ప్రభాతవార్త:** మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం భారత వైజ్ఞానిక రంగాన్ని ఎంతో అభివృద్ధి పరిచారని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లో ఆదివారం మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఎపిజె.అబ్దుల్‌కలాం వర్ధంతిని నిర్వహించారు. సుదర్శన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు కలాం విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. దేశ రక్షణ రంగంలో కలాం పలు ఆవిష్కరణలు చేసి అంతరిక్ష గమనాన్ని మార్చి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో చీమల భానుయాదవ్, సత్యనారాయణ, కృష్ణయాదవ్, లక్ష్మారెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, సదానందరెడ్డి, మహేశ్, సాయిలు, రఘురాంరెడ్డి, వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు షాబాద్‌కు ప్రభుత్వ చీఫ్ విప్ రాక

**షాబాద్, జులై 27, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సోమవారం ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యలు వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ తెలిపారు. మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన, షాబాద్ పీహెచ్సీలో వనమహోత్సవం, ఎంపిడివో కార్యాలయంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యాక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డిలు హాజరౌతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## చిరంజీవి అభిమాని కుటుంబానికి చేయూత

**నందిగామ, జూలై 27, ప్రభాతవార్త :** ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి వీరాభిమాని నందిగామ కు చెందిన సప్పిడి నరసింహులు గత వారం రోజుల క్రితం మృతి చెందారు. కడునిరుపేద కుటుంబంలో ఉన్న సప్పిడి నరసింహులు కుటుంబ సభ్యులకు సదర్ శ్రీను, జిల్లా బీసీ సేన అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ ఆదివారం ఓదార్పు నిస్తూ మానవతా దృక్పథంతో అతని దినవారానికి సరిపడ ఆహార వస్తు సోమాగ్రి కోసం రూ.7000 అందజేశారు. నిరుపేద కుటుంబానికి అప్పన్న హస్తం ఇస్తూ కొండంత భరోసా ఇస్తున్న సదర్ శీను సేవలను కొనియాడుతూ నర్సింలు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కొడంగల్, జూలై 27భాతవార్త :** కొడంగల్ పట్టణంలోని శ్రీబాలాజీ కేజీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఉత్సహంగా ఆత్మీ సమ్మేళనం జరుపుకున్నారు. పాఠశాలలో 1997.1998 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో ఆపూర్వ ఆత్మీ సమ్మేళనం నిర్వహించారు. 27 ఏళ్ళ అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలలో మైమరచి పోయారు. అప్పుడు చదువు చెప్పిన ఉపాధ్యాయులు వెంకటప్ప, రవీందర్, పద్మ, నిర్మల, షహీద, నర్సింగ్‌నాయక్‌లను ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు క్రాంతికుమార్, శ్రీకాంత్, నాగరాజు, ప్రవీన్, చంద్రమోహన్, సంజీవ్, హేమలత, జయశ్రీ తదితరులు ఆటపాటలతో సందడిగా గడిపారు. మరోవైపు జీవితంలో స్థిరపడిన పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

## జీనోమ్‌వ్యాలీ సిఐ గురవయ్యకు సన్మానం

**శామీర్‌పేట, జూలై 27, ప్రభాతవార్త :** తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పోలీస్ నూతన ఇన్స్‌పెక్టర్‌గా గురువయ్య బాధ్యతలు చేపట్టటంతో శామీర్‌పేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సింగ్‌రావు ఘనంగా సన్మానించారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి జోనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్‌లో నూతన సిఐ గురువయ్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఇటీవలనే జీనోమ్‌వ్యాలీ సిఐగా విధులు నిర్వహించిన వెంకట్‌రెడ్డి బదిలీ కావటంతో ఆయన స్థానంలో నూతన సిఐగా గురువయ్య విచ్చేశారు. సామాన్య ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సిఐని కోరటం జరిగిందని, శాంతి భద్రతల విషయంలో వెంటనే తగు చర్యలు ఉంటాయని సిఐ గురువయ్య స్పష్టం చేసినట్లు ఆయన వివరించారు. జోనోమ్‌వ్యాలీ బయోటెక్ పార్కులు, పారిశ్రామిక వాడ, తుర్కపల్లి, లాల్‌గడిమలక్‌పేట్, కొల్తూర్ గ్రామాలు ఈ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న సంగతి తెలిసిందే. జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్‌గా గురువయ్య బాధ్యతలు చేపట్టటంతో ఆయనతో పాటు పలువురు కలిసి స్వాగతించటం జరిగింది.




## నేడు గోదారంగమన్నార్‌స్వామి కళ్యాణోత్సవం

**ఘట్‌కేసర్, జూలై 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత మన్నార్ రంగనాయకస్వామి దేవస్థానంలో ఆదివారం నిత్యవిధి, అశ్వవాహన సేవ, సాయంత్రం గజవాహన సేవ ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ధర్మకర్తలు వేదమంత్రోచ్చారణాలు, మంగళవాయిద్యాలతో ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. సోమవారం ఉదయం గరుడసేవ, గోదాదేవి తిరునక్షత్రం, సాయంత్రం 6 గంటలకు ఆలయ ప్రాంగణంలో స్వామి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని ధర్మకర్తలు తెలిపారు. కళ్యాణోత్సవానికి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డితో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు విచ్చేస్తున్నారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.


గజవాహనసేవ నిర్వహిస్తున్న ధర్మకర్తలు

# మొక్కు'బడే'నా?

### సమస్యల చట్రంలో సర్కారు స్కూళ్లు
### కనీస వసతులు లేక చట్టుబండలవుతున్న చదువులు
### పెచ్చులూడిపడుతున్న భవనం పై కప్పులు
### శిథిలావస్థలో మరుగుదొడ్లు
### నీరుగారుతున్న పాలకుల హామీలు


వర్షం కురుస్తుండటంతో నీరు కింద పడకుండా అడ్డుపెట్టిన బక్కెనలు


శ్రీనివాసుల గూడ పాఠశాలలో పెచ్చులూడిన తరగది శ్లాబు


బండ కుంట తండాలో మూత్రశాలల దుస్థితి

**నందిగామ, జూలై 27 ప్రభాతవార్త :** నందిగామ మండలంలోని ఆయా గ్రామంలో ఉన్న పాఠశాల దుస్థితి అధ్వానంగా మారింది. మండలంలోని శ్రీనివాసుల గూడ మండల పరిషత్ పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. తరగతి గదుల స్లాబ్ సిమెంట్ పెచ్చులూడి ఇనుప చువ్వలు తేలి భయానకంగా మారింది. ఒక్కోసారి సిమెంట్ పెచ్చులు ఊడి పడడంతో విద్యార్థులు వణికిపోతున్నారు. ఇదిలా ఉంటే భారీ వాన పడితే పాఠశాల కొరవడంతో క్రింద బకెట్లు, డబ్బాలు పెట్టుకొని నీటిని ఒడిసి పట్టుకుంటున్నారు. నందిగామ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బండకుంట తండాలో ఉన్న పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మించలేదు. పాఠశాలలోఎలుకలు, పందికొక్కులు రాజ్యమేలుతున్నాయి. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించే ఆయా లేకపోవడంతో ఉపాధ్యాయురాలే అన్నం వండుకొని తెచ్చే దుస్థితి ఏర్పడింది. గతంలో నిర్మించిన మూత్రశాలలు, మరుగుదొడ్లు ఆచరణ లేక శిథిలావస్థకు చేరుకొని అధ్వానంగా తయారై నరకం అనుభవిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు లేక ప్రైవేటు పాఠశాలల మోగ్గు చూపుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సప్పగూడలో పాఠశాల పక్కన పిచ్చి మొక్కలతో నిండి ఉండడంతో, ఆవరణలోకి విష పురుగులు వస్తున్నాయని విద్యార్థులు వాపోయారు.

ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన సర్కార్ బడుల సమస్యలు తీరడం లేదని ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ఎమ్మెల్యే గారు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పునరుద్ధరించాలని గోడు వెల్లబోసుకుంటున్నారు.

..సమస్యలను జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లాం..

నందిగామ మండలంలో ఆయా గ్రామాలలో ఉన్న పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం కోసం జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న ఎమ్మార్సీ బిల్డింగ్ నిర్మాణం అర్ధాంతరంగా పనులు ఆగిపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఎంఈఓ చెప్పుకొచ్చారు.


కూలిన జడ్‌పిహెచ్ పాఠశాల ప్రహరి గోడ

**పెద్దేముల్, జులై 27, ప్రభాతవార్త:** జడ్‌పిహెచ్ పాఠశాలలో కనీస మౌళిక వసతులు లేకపోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం లక్షల రూపాయిలు వెచ్చిస్తున్న సంబంధిత అధికారుల, కాంట్రాక్టర్ల నిర్లక్షంతో నీరుగారిపోతున్నాయి. అందుకు ఉదహారణగా పెద్దేముల్ మండలం మంబాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 6 నుంచి 10వ తరగతి వరకు కొనసాగుతున్న ఈ పాఠశాలలో 375 విద్యార్థులకు 18 మంది ఉపాధ్యాయులు విద్యాభోధనలు భోదిస్తున్నారు. తాండూరు - హైద్రాబాద్ ప్రధాన మార్గములో ఉన్న ఈ జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో సమస్యలు తాండవం చేస్తున్నాయి.

**పశువుల దొడ్డిగా మారిన ప్రాంగణం**

ప్రధానంగా విద్యార్థులకు తాగునీరు కోసం మిషన్ భగిరథ నీరు సక్రమంగా రావడంలేదని ఉపాధ్యాయులు, విద్యార్థులు పేర్కొంటున్నారు. తాగునీటి కోసం బోరు మోటారు ఉన్న అట్టి నీళ్ళు మంచిగా ఉండటంలేదని వాపోతున్నారు. పాఠశాల ప్రహరి గోడ కూలిపోవడంతో కుక్కలు, పందులు, పశువులు స్వైరవీహారం చేస్తున్నాయి. అంతేగాకుండా రాత్రి వేళలో దూమపాన, మద్యపాన ప్రియులకు నిలయంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. వర్షపు నీరు కూడా పాఠశాల ఆవరణలో నిలవడంతో దోమలు, ఈగలు రోతపుట్టిస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

**నిధులు మంజూరైనా నిర్లక్ష్యమేనా?**

సుమారు ఏడాదిన్నర క్రితం టాయిలెట్ల నిర్మాణం కోసం రూ. 7,65 లక్షలు మంజూరు చేసారు. అందులో మొదట విడతగా రూ. 2,80 లక్షల వరకు బిల్లులు డ్రా చేసుకున్నారు. సగం వరకు


అసంపూర్తిగా టాయిలెట్లు




నిర్మాణ పనులు చేసి కాంట్రాక్టరు అసంపూర్తిగా వదిలేసారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు.

**మహిళా టీచర్ల అవస్థ వర్ణనాతీతం**

ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అవి ఎప్పుడో పూర్తి అవుతాయో తెలియని పరిస్థితి ఏర్పడిందని పలువురు మండిపడుతున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. స్కావెంజర్స్ లేక పాఠశాలలో ఎక్కడ చూసిన చెత్తచెదారంతో దర్శనమిస్తున్నాయి. అంతేగాకుండా మద్యాహ్న భోజన నిర్వహకులకు బిల్లులు రాక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.